# మీ ప్రవర్తన తప్పు అని ప్రశ్నిస్తే... ఇల్లు ముట్టడిస్తామని బెదిరిస్తారా

- మీడియా సమావేశంలో వైసిపి నాయకుల ఆరోపణలు ఖండించిన కూటమి నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ ముఖ్య నేతలు.

**గోరంట్ల ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

40 ఏళ్ల రాజకీయ చరిత్ర కలిగి ఒక ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పాలిస్తున్న నారా చంద్రబాబు నాయుడు తల్లిని వ్యక్తిగతంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు దూషిస్తే కూటమి నాయకులు చూస్తూ ఊరుకోవాలా అంటూ గోరంట్ల మండల కూటమి నాయకులు ఆదివారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ప్రశ్నించారు,అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలపై గోరంట్ల బస్టాండ్ నందు శనివారం సాయంత్రం దిష్టిబొమ్మ దగ్ధం చేసి ఆయన మాటలను ఖండించడం జరిగిందని, అయితే మాజీ ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి ఖండనపై వైసిపి మండల కన్వీనర్ వెంకటేష్ మరియు మాజీ సింగల్ విండో అధ్యక్షులు గంపల రమణారెడ్డి,రఘురామిరెడ్డి,అశ్వర్థ రెడ్డి,పట్టణ కన్వీనర్ మేదర శంకర్ తదితరులు దానిని చిత్రీకరిస్తూ క్షమాపణ చెప్పాలని లేకుంటే ఇల్లు ముట్టడిస్తామని బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకోమని దమ్ము ధైర్యం ఉంటే సుబ్బారెడ్డి ఇంటిని ముట్టడించాలని మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, డైరెక్టర్ రవి నాయక్, జనసేన జిల్లా కార్యదర్శి సురేష్ , జయరామ్ లు సవాల్ విసిరారు, అలాగే అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలు సమర్థిస్తూ వైసిపి నాయకులు వత్తాసు పలకడం సిగ్గుచేటు అన్నారు, గెలుపోటములు ఖాయమని అయితే ఓటమిని జీర్ణించుకోలేక కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇలాంటి నీచ రాజకీయాలకు తిరుపతి కల్తీ నెయ్యి వ్యవహారాన్ని పక్కదారి పట్టించడానికి చేస్తున్న గ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని మళ్ళీ అధికారంలోకి రావడం మీ కల అని తెలిపారు,గంపల రమణారెడ్డి గారు మీరు నా వద్ద 10 లక్షల రూపాయలు డబ్బులు తీసుకొని కారు కొనలేదా అని సుబ్బారెడ్డిక్ ప్రశ్నించారు,మీ కుటుంబం పై రెండు సార్లు మా తల్లి మా కుటుంబం జడ్పిటిసిగా గెలుపొందడం జరిగిందని దానిని తీర్ణించుకోలేక తనపై కుట్ర రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు,జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి కులస్తులను ఎక్కడ మాట్లాడలేదని ఒక ముఖ్యమంత్రిని వారి తల్లిని వ్యక్తిగతంగా వాడలేని పదంలో దూషిస్తే అంబటి రాంబాబుని మాత్రమే ఆయన వ్యాఖ్యలను ఖండించడం జరిగిందని దానిని దృష్టి మళ్లించడానికి రెడ్డి కులస్తులను దూషించారని సుబ్బారెడ్డి పై చేసిన ఆరోపణలు అవాస్తవమన్నారు, ఒకరిపై చేస్తే కులానికి అంటగట్టడం సిగ్గుచేటు అన్నారు,. ఇప్పటికైనా అభివృద్ధిని స్వాగతించాలని ఎప్పుడూ అభివృద్ధిని అడ్డుకోకూడదని,చేతనైతే అభివృద్ధిపై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, హస్త కళల డైరెక్టర్ పులేరు సోమశేఖర్,జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్ , సర్పంచ్ సరోజ నాగే నాయక్, బీజేపీ మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ,బొట్టు శ్రీనివాసులు, గిరిధర్ గౌడ్, జయరాం, షామీర్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దేవరకొండ ఉమా శంకర్, శ్రీనివాసులు, రాజారెడ్డి,సుబహన్, భాస్కర్ రెడ్డి ,కన్నారెడ్డి, ప్రభాకర్,గుంతపల్లి మహేష్ యాదవ్,తో పాటు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఎస్ఆర్ యూ ట్యూబ్ ఛానల్‌కు అవార్డుల పంట..!

- వివిధ విభాగాల్లో మూడు అవార్డులు అందుకున్న సుధాకర్ బృందం - అవార్డులను ప్రధానం చేసిన అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు



అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు చేతుల మీదుగా అవార్డు అందుకొంటున్న సుధాకర్ బృందం

**ఉరవకొండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

ఏఎస్ఆర్ యూ ట్యూబ్ ఛానల్‌కు అవార్డుల పంట పండింది. 8వ అనంత షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్-2026 శనివారం రాత్రి అనంతపురం నగరంలోని 80 ఫీట్ రోడ్డులోగల రాజు గార్డెన్‌లో అట్టహాసంగా జరిగింది. ఈ ఫెస్టివల్‌లో ఉరవకొండకు చెందిన యూ ట్యాబర్ సుధాకర్‌కు చెందిన ఏఎస్ఆర్ యూ ట్యూబ్ ఛానల్‌కు మూడు విభాగాల్లో ఉత్తమ అవార్డులు దక్కాయి. రైతు ఇతివృత్తంపై నిర్మించిన 'ఓ రైతన్న జర భద్రం' అనే చిత్రం (ఉత్తమ రైతు చిత్రం), 'ఎటు మీ ప్రయాణం' (ఉత్తమ సందేశాత్మక చిత్రం), ఎటు మీ ప్రయాణం చిత్రంలో నటించిన అజయ్ రాహుల్‌కు (ఉత్తమ విలన్) అవార్డులు దక్కాయి. అనంతపురం షార్ట్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు రషీద్‌బాషా, ముఖ్య అతిథి అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు తదితరుల చేతుల మీదుగా ఏఎస్ఆర్ యూ ట్యూబ్ ఛానల్ అధినేత సుధాకర్ బృందం అవార్డులు అందుకుంది. ఈ సందర్భంగా సుధాకర్ విలేఖరులతో మాట్లాడుతూ తమ ఏఎస్ఆర్ యూ ట్యూబ్ ఛానల్ ఇప్పటి వరకు 186 షార్ట్ ఫిల్మ్‌లను రూపొందించిందన్నారు. వరుసగా రెండో ఏడాది కూడా మూడు కేటగిరిల్లో అవార్డులు తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మరింత ఉత్సాహంతో సమాజానికి ఉపయోగపడే మరిన్ని సందేశాత్మక షార్ట్ ఫిల్మ్‌లను నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బృంద సభ్యులు, అనంత షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ జ్యూరీ సభ్యులు, అనంతపురం షార్ట్ ఫిల్మ్ సొసైటీకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఫెస్టివల్ ఫిలింలో... కలకు కిరీటం సురేష్‌కు 4 అవార్డులు



అవార్డు అందుకుంటున్న నిర్మాత సురేష్.

**గోరంట్ల ఫిబ్రవరి 1 ప్రభాత వార్త**

అనంతపురం నగరంలోని రాంనగర్‌లో ఉన్న రాజు గార్డెన్ వేదికగా ఎనిమిదవ అనంత షార్ట్ ఫిలిం ఫెస్టివల్ అవార్డు కార్యక్రమం అట్టహాసంగా, కళాప్రియుల హృదయాలను ఆకట్టుకునే విధంగా నిర్వహించబడింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఆర్ఓ రామకృష్ణారెడ్డి, ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు , మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లా పల్లవి గారు, మాజీ అహుడ చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాసులు సత్య సాయి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ మరియు జి ఎం ఎస్ గేలరీ ఫిల్మ్స్ అధినేత జిఎం సురేష్ హాజరై, యువ కళాకారులను ప్రోత్సహిస్తూ కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చారు. నగర ప్రముఖుల సమక్షంలో ఈ వేడుక ఘనంగా సాగింది. ఈ సందర్భంగా అనంత ఫిలిం సొసైటీ అధ్యక్షులు రషీద్ భాష , యాంకర్ రమేష్ మాట్లాడుతూ వారం రోజుల పాటు లఘు చిత్రాల ప్రదర్శనలు నిర్వహించామని, ఈ పోటీకి దేశవ్యాప్తంగా 142 లఘు చిత్రాలు రావడం గర్వకారణమని తెలిపారు. వాటిలో 60 లఘు చిత్రాలను ఎంపిక చేసి, 24 విభిన్న కేటగిరీలలో ప్రతిభావంతులకు అవార్డులు ప్రదానం చేయడం జరిగిందని వెల్లడించారు. ఈ వేడుకలో డైరెక్టర్లు, నిర్మాతలు, ఆర్టిస్టులు, డిఓపీలు, సంగీత దర్శకులు సహా సినిమా రంగానికి చెందిన అన్ని విభాగాల ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.అలాగే ఈ లఘు చిత్రాలకు న్యాయనిర్ణేతలుగా వెంకట కన్నా కట్ట, వెంకటేశ్వరరావు, సుబ్రహ్మణ్యం సాయి, దుర్గా రమేష్ తమ విలువైన సేవలు అందించి, ప్రతిభకు న్యాయం చేశారు.

# అంబటి వ్యాఖ్యలను ఖండించిన మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి



అంబటి వ్యాఖ్యలను ఖండిస్తున్న మాజీ ఎంపీపీ

**గోరంట్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

ఒక మాజీ మంత్రి అయి ఉండి నీకు వయసు పెరిగింది కానీ బుద్ధి మాత్రం పెరగలేదు ఇంకా అధికారంలోనే ఉన్నామని భ్రమలో మాట్లాడుతున్నారని వెంటనే మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి అంబటి వ్యాఖ్యలను ఖండించారు. ఈ సందర్భంగా ఆమె ఆదివారం మాట్లాడుతూ అంబటి వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయన్నారు. మహిళల పట్ల మీకు మీ పార్టీకి ఉన్న గౌరవం ఏ పాటిదో ఈ సంఘటనను బట్టి అర్థం అవుతోందన్నారు. యావత్ మహిళా సమాజం ఛీ కొడుతోంది రాంబాబు మా నాయకునికి మహిళా సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేకుంటే రానున్న రోజుల్లో యావత్ మహిళా సమాజాన్ని ఏకం చేసి తగిన బుద్ధి చెబుతామని మహిళలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణితో పాటు మాజీ వార్డు మెంబెర్ అదిలక్ష్మి, నాగమణి, గంగరత్నబాయి, తదితర మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు బాధ్యతగా పని చేసినప్పుడే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయి

- మాజీమంత్రి వెంకటరమణప్ప



కే.రాంపురం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషిచేసిన ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న దృశ్యం

**పావగడ, జనవరి 1 ప్రభాతవార్త**

ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల బాధ్యతగా విధులను నిర్వహించినప్పుడే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయన్న అభిప్రాయాన్ని మాజీ మంత్రి వెంకటరమణప్ప వ్యక్తపరిచారు. శుక్రవారం రాత్రి నియోజకవర్గంలోని కె.రాంపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు ఉపాధ్యాయులు విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పాలన్నారు ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాలంటే ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సహకరించాలన్నారు. పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రులపై ఆధారపడి వుంటుందన్నారు. విద్యావంతులైతే అన్ని రంగాలలోనూ అభివృద్ధి చెందవచ్చన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన కష్టపడి చదివి ఉత్తమ భవిష్యత్తును రూపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మధుగిరి డిడిపిఐ మాధవరెడ్డి, మధుగిరి బిఇఓ హనుమంతురాయప్ప, పావగడ బిఈఓ రేణుకమ్మ, ఎస్‌డిఎంసి అధ్యక్షుడు విజయ కర్ణాటక నాగేష్, బిఆర్ సి.వెంకటేష్, చిక్కహళ్లి గ్రామపంచాయతీ అధ్యక్షురాలు రామాంజనమ్మ గోపి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# కాఫీ విత్ వైసీపీ లీడర్స్ కార్యక్రమంలో మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్

- జంగిల్ రాజ్యంలా ఏపీని మార్చేసిన చంద్రబాబు
- జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్



కొనాపురంలో మాజీ మంత్రి ఉష శ్రీ చరణ్...

**పెనుకొండ ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)**

ఆంధ్రప్రదేశ్ ను జంగిల్ రాజ్యం లా సీఎం చంద్రబాబు మార్చేశారని మాజీ మంత్రి శ్రీసత్యసాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆరోపించారు. ఆదివారం మండల పరిధిలోని కోనాపురంలో గుడ్ మార్నింగ్ విత్ వైసీపీ లీడర్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ కోనాపురంలోని వైసీపీ లీడర్స్ అందరిని ఆప్యాయంగా పలకరించి గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వార్డ్ కమిటీ నిర్మాణం గురించి చర్చించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ను జంగిల్ రాజ్యంలో మార్చేశారని,అటవీకుల తరహాలో అంబటి రాంబాబు ఇంటిపై దాడి చేసి టిడిపి గూండాలు హత్యాయత్నంకి పాల్పడ్డారని,రాష్ట్ర వ్యాప్తంగా శాంతి భద్రతలు గాడి తప్పాయని,శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడింది అనడానికి ఇంతకంటే సాక్ష్యం కావాలా చంద్రబాబునాయుడు అంటూ ఆమె ధ్వజమెత్తారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై టీడీపీ గూండాలు, కార్యకర్తలు దాడి చేసి,ఇల్లు ధ్వంసం చేశారు. ఆయనపై, ఆయన కుటుంబ సభ్యులపై హత్యాయత్నం కేసు వేశారనీ తెలిపారు. రాష్ట్రంలో జంగిల్ రాజ్ ప్రభుత్వం నడుస్తోంది అని మరోసారి రుజువైంది. తెలుగుదేశం పార్టీని, కూటమి నాయకులకు హెచ్చరిస్తున్నాం మా ప్రభుత్వం రాగానే,కర్మ తిరిగి వస్తే ఎలా ఉంటుందో మీ అందరికీ రుచిచూపిస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో పెనుకొండ మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, పట్టణ టిడిపి కన్వీనర్ నరసింహులు, మాజీ మండల కన్వీనర్ నాగలూరు బాబు, గుట్టూరు నారాయణస్వామి, మావటూరు సర్పంచ్ నాగరాజు, కురుబవాండ్లపల్లి చెన్నకేశవులు, కొండంపల్లి గోపాల్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

**ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యం

పట్టణంలోని రాంనగర్ నివాసముంటున్న వెంకటా చారి అనే చేనేత కార్మికుడు అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న చేనేత ప్రముఖుడు, టీడీపీ నాయకులు సంధారాఘవ మానవతా దృక్పథంతో స్పందించి రూ.10వేలు మృతుని కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ కౌన్సిలర్ శీలామూర్తి, చంద్రమౌళి,తెలుగు మహిళా నాయకురాలు సునంద పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన 40 బస్తాల పీడీఎస్ బియ్యం సీజ్

-ఈసీ చట్టం మేరకు పై అధికారులకు నివేదిక పంపుతామన్న తహాశీల్దార్

**ఉరవకొండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



పీడీఎస్ బియ్యం సీజ్‌చేసిన దృశ్యం

పట్టణంలోని లక్ష్మినరసింహ కాలనీలోని ఒక ఇంటి ముందు అక్రమంగా నిల్వ ఉంచిన 40 బస్తాల పీడీఎస్ (ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన) బియ్యంను సీజ్ చేయడం జరిగిందని తహాశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా తెలిపారు. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచారని ఆదివారం ఉదయం వచ్చిన కచ్చితమైన సమాచారం మేరకు పోలీసులతో కలిసి వెళ్లి బియ్యం బస్తాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌ను తరలించి భద్రపర్చడం జరిగిందన్నారు. ఈసీ చట్టం కింద తదుపరి చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిక పంపడం జరిగిందని తహాశీల్దార్ వివరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వోలు పెన్నోబిళేసు, షేక్షావలి, హెడ్ కానిస్టేబుల్ అంజయ్య ఉన్నారు.

# యువశక్తి కి ఊపిరి నిర్మల బడ్జెట్

- బెస్ట్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్....డాక్టర్ నాగజ్యోతి.

**గోరంట్ల ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



వైస్ ఛాన్సలర్ నాగజ్యోతి

డాక్టర్ నిర్మల సీతారామన్ సమర్పించిన 2026-27 బడ్జెట్ ఖచ్చితంగా యువ శక్తి ఆధారిత బడ్జెట్ అని బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ నాగజ్యోతి అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా బడ్జెట్ పై ఆమె మాట్లాడుతూ బడ్జెట్ 3 కర్తవ్యాల చుట్టూ నిర్మించబడింది, వీటిలో రెండవది యువత ఆకాంక్షలను మరియు సామర్థ్య నిర్మాణాన్ని నెరవేరుస్తుంది.డిజైన్ పరిశ్రమలో అపారమైన వృద్ధి ఉన్నప్పటికీ నైపుణ్యం కలిగిన డిజైనర్ల కొరతను ఎత్తిచూపే తూర్పు భారతదేశంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ ఏర్పాటును బడ్జెట్ ప్రతిపాదిస్తుంది.విశ్వవిద్యాలయాలు, పరిశోధన మరియు నైపుణ్య కేంద్రాలను కలిపి పరిశ్రమ కారిడార్ల సమీపంలో విశ్వవిద్యాలయ టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేయాలని బడ్జెట్ ప్రతిపాదిస్తుంది. సాంకేతిక విద్యలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిగణనలోకి తీసుకుని, స్టీమ్ సంస్థలతో ప్రతి జిల్లాలో ఒక మహిళా హాస్టల్‌ను బడ్జెట్ ప్రతిపాదిస్తుంది. 2030 నాటికి విద్యా వ్యవస్థలో ప్రారంభ నైపుణ్యాలను దృష్టిలో ఉంచుకుని 2 మిలియన్ల మంది నిపుణులను సృష్టించడానికి 15000 పాఠశాలలు మరియు 500 కళాశాలలలో ఏవిజిసి కంటెంట్ సృష్టికర్త ప్రయోగశాలలను బడ్జెట్ ప్రతిపాదిస్తుంది. టూరిస్ట్ గైడ్‌లకు శిక్షణ మరియు శిక్షణ, కోచింగ్, క్రీడా శాస్త్రం, పోటీలు మరియు మౌలిక సదుపాయాలను కవర్ చేసే పైప్‌లైన్‌ను నిర్మించడం లక్ష్యంగా పెట్టుకున్న ఖేలో ఇండియా మిషన్, అథ్లెట్లకు మించి అవకాశాలను విస్తరించడం కూడా బడ్జెట్‌లో భాగం అని ఆమె అన్నారు.

# బీసీవై పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యునిగా బెస్త పవన్‌కుమార్

-ఉత్వర్వులు వెలువరించిన పార్టీ కేంద్ర కార్యాలయం

**ఉరవకొండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



బెస్త పవన్‌కుమార్

భారత చైతన్య యువజన పార్టీ (బీసీవై) స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యునిగా ఉరవకొండ పట్టణానికి చెందిన యువ నాయకుడు బెస్త పవన్‌కుమార్ నియమితులయ్యారు. పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఈ మేరకు నియామకపు ఉత్తర్వులు వెలువరించింది. ఈ సందర్భంగా బెస్త పవన్‌కుమార్ విలేఖరులతో మాట్లాడుతూ బీసీవై పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో తనకు చోటు కల్పించడం ద్వారా యువతకు పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ పెద్దపీట వేస్తూ ప్రోత్సహిస్తున్నారని మరొక మారు స్పష్టమైందంటు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో సాగునీరు, నిరుద్యోగ ఇతరత్రా కీలకమైన సమస్యలపై ప్రజల పక్షాన పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తూ అధినేత ఆయన సాధనకు తనవంతు కృషి చేస్తానన్నారు.

# బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో విద్యార్థుల ప్రతిభ



బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో ప్రతిభ చూపిన విద్యార్థులు

**ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో 65 మంది విద్యార్థులు ప్రతిభ కనబరచినట్టు మల్టీస్టార్ ఆలిండియా బుడోఖాన్ కరాటే అకాడమీ మాస్టర్ ఇనాయత్ బాషా తెలిపారు. ఈ టెస్టులో 80 మంది విద్యార్థులు పాల్గొనగా 65 మంది ప్రతిభ కనబరిచారు. వీరికి టీడీపీ నాయకులు సందారాఘవ. జింకాపురుషోత్తం, కొత్తపేట ఆది,కదిరి సీనియర్ కరాటే మాస్టర్ షెక్షావలిలు ఎల్లో, ఆరెంజ్, గ్రీన్, బ్లూ, పర్పుల్, బ్రౌన్, బెల్ట్స్ తోపాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు కరాటే నేర్చుకోవడంతో ఆత్మరక్షణ ఇస్తుందన్నారు.

# చెన్నకేశవస్వామి ఆలయంలో వైభవంగా ప్రాకారోత్సవం

**ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



ఉంజల్ సేవ నిర్వహిస్తున్న అర్చకులు

పట్టణంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో ఆదివారం స్వామివారికి ప్రాకారోత్సవ కార్యక్రమాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రథ సప్తమి ఉత్సవాలలో పాల్గొన్న 7 భజన మండలిన భ్యులను పిలిచి వారిచేత శ్రీవారికి ప్రాకారోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఊంజల్ సేవలో వారిచేత స్వర నీరాజనం చేయించారు. అనంతరం రథసప్తమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి కృషిచేసినవారికి సన్మానం చేశారు.

# కిడ్నీ వ్యాధి గ్రస్తునికి ఆర్థిక సాయం

**ముదిగుబ్బ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త.**



ఆర్థిక సాయం అందజేస్తున్న మీసేవ చంద్ర

మండల కేంద్రంలో ని పాత ఊరికి చెందిన అన్నమనేని సత్య నారాయణ గత ఆరు సంవత్సరాల నుండి కిడ్నీల వ్యాధితో బాధపడుతూ డయాలసిస్చేసుకునేందుకు ఆర్థిక స్థోమత లేక ఇబ్బందివడుతున్న విషయాన్ని గమనించి తన వంతు సాయంగా మండల వైసీపీ వైస్ ప్రెసిడెంట్ మీసేవ చంద్ర బాధితునికి పదివేలరూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసిదాతృత్వాన్నిచాటుకున్నారు. అంతేకాకుండా సత్యనారాయణకుటుంబాన్ని అన్నివిధాలుగాఆదుకుంటామని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కమ్మసామాజికవర్గకార్యక్రమంలో ఈ సహాయాన్ని భార్యతో కుటుంబానికి అందజేశారు.

# కృష్ణ మందిరం నందు పౌర్ణమి ప్రత్యేక పూజలు

**నల్లచెరువు ఫిబ్రవరి:1 ప్రభాత వార్త**

నల్లచెరువు మండల కేంద్రంలోని స్థానిక గీతా మందిరం నందు ఆలయ అధ్యక్షులు దాదం శివారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పౌర్ణమి వేడుకలను ఆలయ అర్చకులు సుబ్రమణ్య స్వామి సురేష్ స్వామి శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళ స్నానాలు గంధం కుంకుమ పాలాభిషేకాలు ప్రత్యేక పుష్పాలతో అర్చనలు నైవేద్యాలతో స్వామివారికి సమర్పించి భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి దర్శించుకునేందుకు భక్తులు వీర గ్రామాల నుండి వచ్చి పౌర్ణమి పూజలు పాల్గొని స్వామివారి దర్శించుకున్నరు తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు శ్రీకృష్ణ గీతాలు పలు కార్యక్రమాలు భజనలు నిర్వహించారు కార్యక్రమంలో బూసిపల్లి నరసింహారెడ్డి. సూర్యనారాయణ. శంకర తదితరులు పాల్గొన్నారు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆలయ అధ్యక్షులు దాదం శివారెడ్డి

# అగ్ని ఆహుతైన వేరుశనగ పొట్టు



వేరుశనగ పొట్టుకి మంటలు చెలరేగుతు కాలుతున్న పొట్టు,

**నల్లచెరువు,ఫిబ్రవరి :1 ప్రభాత వార్త ,**

మండల కేంద్రంలోని జనజీవన రైతు ఉత్పత్తిదారుల సంఘం కార్యాలయ ప్రాంగణంలో శనివారం అగ్ని ప్రమాదం సంభవించింది, సంఘానికి చెందిన వేరుశనగ మిల్లు ప్రాంగణంలో నిల్వ ఉంచిన వేరుశనగ పొట్టుకు అకస్మాత్తుగా అగ్ని మంటలు అంటుకొని భారీ మంటలు చెలరేగాయి.ఈ ఘటనలో సుమారు రూ.5 లక్షల విలువైన వేరుశనగ పొట్టు పూర్తిగా అగ్నికి ఆహుతైంది.వేరు శెనగ పొట్టకు సమీపంలో ఉన్న విద్యుత్ నియంత్రికలో చెలరేగిన నిప్పురవ్వల కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్లు నిర్వాహకులు తెలిపారు.మిల్లులో పనిచేస్తున్న సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ, మంటల తీవ్రత ఉధృతంగా ఉండటంతో విఫలమయ్యారు.వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న కదిరి అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సకాలంలో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.అగ్నిమాపక సిబ్బంది వేగవంతమైన, సమర్థవంతమైన చర్యల వలన మిల్లులోని యంత్రాలు,నిల్వ ఉంచిన వేరుశనగ విత్తనాలు, ఉలవలు తదితర పప్పు దినుసులు అగ్నికి ఆహుతి కాకుండా పరిరక్షించగలిగారు.సకాలంలో స్పందించిన అగ్నిమాపక శాఖ సమయోచిత చర్యల పట్ల జనజీవన రైతు సంఘం నిర్వాహకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# అంబటి రాంబాబు పై కేసు నమోదు

**గోరంట్ల ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీమంత్రి అంబటి రాంబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై చేసిన అను చిత వ్యాఖ్యలపై గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ఫిర్యాదు మేరకు మాజీ మంత్రి అంబటి రాంబాబు పై కేసు నమోదు చేసినట్లు సీఐ శేఖర్ తెలిపారు.

## షర్మిలారెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి

కాంగ్రెస్ ఇంచార్జ్ రాంభూపాల్ రెడ్డి పిలుపు



విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

గ్రామీణ ఉపాధి హామీ పథకంపై కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ఈ నెల 2, 3 తేదీల్లో అనంతపురం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, రైతు కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కళ్యాణదుర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంభూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, యూపీఏ ప్రభుత్వ హయాంలో నాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ నాయకత్వంలో పేదలకు పని హక్కు కల్పించేలా చట్టబద్ధంగా గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. మహాత్మా గాంధీ పేరుతో ప్రారంభమైన ఈ పథకం కోట్లాది పేద కుటుంబాలకు జీవనాధారంగా మారిందన్నారు. అయితే, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా నాయకత్వంలో పేదల సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. ఈ నెల 3న సెట్టూరు మండలం ఐదుకల్లు గ్రామంలో నిర్వహించనున్న రచ్చబండ కార్యక్రమాన్ని ప్రజా సమస్యలపై రాజకీయ పోరాటానికి వేదికగా మార్చాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వివిధ మండలాల కన్వీనర్లు పాల్గొన్నారు.

## రథోత్సవంలో పాల్గొన్న హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ

**సోమందేపల్లి ఫిబ్రవరి1 ప్రభాతవార్త**



రథోత్సవంలో పాల్గొన్న రామకృష్ణ

మండలం లోని మాగచెరువు గ్రామంలో వెలసిన కొల్లాపూరమ్మ మహాలక్ష్మి రథోత్సవం జాతర ఆదివారం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా గ్రామస్తులు ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన పూజ కార్యక్రమం లో బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని రథం లాగి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక రాయలసీమ కోఆర్డినేటర్ చల్లపల్లి ఈశ్వర్ జిల్లా గౌరవాధ్యక్షులు రంగేపల్లి కదిరప్ప, నియోజిక వర్గం గౌరవ సలహాదారులు రిటైర్డ్ విఆర్ఓ గోవిందప్ప, సోమందేపల్లి మండల ఉపాధ్యక్షుడు సంజీవప్ప, కెనరా బ్యాంకు అంజి తిప్పన్న, నరేష్ , కళ్యాణ్ కుమార్, కళ్యాణ్, పందిపర్తి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సంతే కొండాపురం మారెమ్మ జాతరకు ఆహ్వానించిన నాయకులు




జాతరకు రంగయ్యను ఆహ్వానిస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

బ్రహ్మసముద్రం మండలం సంతే కొండాపురం గ్రామంలో ఫిబ్రవరి నెల4,5,6 తేదీలలో జరుగు మారెమ్మ, దేవమ్మ గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి కళ్యాణదుర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తలారి రంగయ్యను ఆహ్వానించిన సంతే కొండాపురం బ్రహ్మసముద్రం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, కళ్యాణదుర్గంరూరల్ కన్వీనర్ గోళ్ళ సూర్యనారాయణ, బ్రహ్మసముద్రం మండల వైస్ కన్వీనర్ కొర్లకుంట రాము, కుళాయి స్వామి, రామాంజనేయులు, రామస్వామి, బ్రహ్మసముద్రం మండల బీసీ సెల్ అధ్యక్షుడు మంజు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్, తాలూక వికలాంగుల అధ్యక్షుడు పాతలింగ, లింగమయ్య, మండల సోషల్ మీడియా ఉపాధ్యక్షులు మంజు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని కారు ఢీకొని బాలుడు మృతి

**తాడిమర్రి ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)**



మృతి చెందిన ఓం సాయి

మండల కేంద్రంలో చెరువు కట్ట దగ్గర జరిగిన ప్రమాదంలో ఓం సాయి (13) మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే ఆకాష్ ( ఓం సాయి బావ) ఇద్దరు ద్విచక్ర వాహనంలో పెదకోట్ల గ్రామం నుండి తాడిమర్రి కేంద్రానికి వస్తుండగా చెరువుగట్టు దగ్గర తాడిమర్రి నుంచి పార్నపల్లి వైపు వెళ్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. హుటాహుటిన 108 వాహనంలో బత్తలపల్లి ఆ ర్డి టి ఆసుపత్రికి తరలిస్తుండగా అప్పటికే సాయి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆకాష్ కి వైద్యం అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఓం సాయి తాడిమర్రి ప్రభుత్వ పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్నాడు. సాయి తండ్రి రామకృష్ణ (డ్రైవర్) తల్లి జ్యోతి, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి పూర్తి వివరాలు దర్యాప్తు తర్వాత వివరిస్తామని తెలిపారు.

## నేడు కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్స్

జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

**పుట్టపర్తి(కలెక్టరేట్), ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**

ఈనెల 2న సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లో"పి జి ఆర్ ఎస్" "రెవెన్యూ క్లినిక్స్" కార్యక్రమాలను నిర్వహించి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం రెవెన్యూ క్లినిక్స్ పై రెవెన్యూ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలోని పుట్టపర్తి, పెనుకొండ, ధర్మవరం, కదిరి మరియు మడకశిర డివిజన్లకు చెందిన అధికారులు కలెక్టరేట్‌లో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తారు. ప్రజల నుంచి వచ్చే రెవెన్యూ సంబంధిత ఫిర్యాదులను స్వీకరించి, అక్కడికక్కడే పరిష్కరించేలా ఈ కార్యక్రమం చేపట్టబడుతుందన్నారు. ఈ రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమంలో అడంగల్ లో మార్పులు చేర్పులు, మ్యుటేషన్స్, పట్టాదార్ పేరు మార్పులు, అసైన్మెంట్ పట్టా, ఎఫ్లైన్, జాయింట్ ఎల్పీఎం సబ్ డివిజన్, 22 ఏ చుక్కల భూములు, రస్తా, స్మశాన వాటికల సమస్యలు, అలాగే వివిధ భూ వివాదాలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, ఆన్‌లైన్ రికార్డుల సవరణ, వారసత్వ నమోదు, ఆక్రమణలపై ఫిర్యాదులు తదితర అంశాలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కారం చూపాలనే దిశగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా "[illegible]" లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చున్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. కలెక్టరేట్లో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కుక్కలు దాడులతో ప్రజలు భయభ్రాంతులు

- పట్టించుకోని పంచాయతీ అధికారులు
- రోడ్డగా అడ్డంగా పశువులు కుక్కలు

**కనేకల్ ఫిబ్రవరి 01 ప్రభాతవార్త**



కుక్క కాటుకు గాయాలు పాలు అయిన బాలుడు

కనేకల్లు మండల కేంద్రంలో ఏ దారిలో చూసినా పశువులు కుక్కలు ప్రతిరోజూ కొట్లాడుకుంటూ ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నాయి. పశువులను గోశాలకు తరలించాలని పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఆదివారం రామనగర్ కి చెందిన గంగాధర కుమారుడు భువనేశ్వర్ కి కుక్క కరిసి గాయాల పాలు చేసింది. బాలుని స్థానిక ప్రభుత్వాసుత్రి తరలించగా సీరియస్ గా ఉందని వైద్యులు బళ్లారికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రి పక్కన గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర మెయిన్ రోడ్డులో మరియు దిగువగేరి పాత పోలీస్ స్టేషన్ వద్ద వైయస్సార్ విగ్రహం వద్ద ప్రతిరోజు 20.30 పశువులు రోడ్డు అడ్డంగా పడుకొని కొట్లాడుకుంటూ ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నాయి. వారం రోజులకు క్రితమే విద్యార్థులను పశువులు తరిమాయి ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే తప్ప అధికారులు మేలుకొనరా ప్రమాదము జరగకముందే అధికారులు పట్టించుకోని ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు

## చదువుతోపాటు ఆటలు కూడా ముఖ్యమే

**కనేకల్ ఫిబ్రవరి 01 ప్రభాత వార్త**




క్రీడలను ప్రారంభిస్తున్న ఎస్ఐ నాగ మధు

యువకులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమైనని ఈ రెండిటి పైన శ్రద్ధ వహిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగగలరని కనేకల్ ఎస్సై నాగమధు యువకులకు సూచించారు. కణేకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర క్రీడా మైదానంలో కేపీఎల్ 2 క్రికెట్ మ్యాచ్ లు ఆదివారం ప్రారంభించారు. టోర్నలో కణేకల్ మండల స్థాయిలో ఉత్సాహవంతులైన యువకులు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకుని 6 టీం లుగా ఏర్పడి లీగ్ పద్దతిలో మ్యాచ్ లు ప్రారంభం అయ్యి ప్రతి ఆదివారం మాత్రమే జరుపుతూ మార్చి 8 ఫైనల్ మ్యాచ్ జరుగుతుందన్నారు. ఎస్సై నాగ మధు చేతుల మీదుగా టోర్నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగమధు మాట్లాడుతూ. యువకులు ఆటలతో పాటు ఆరోగ్యం ముఖ్యమని సలహా, సూచనలు ఇచ్చారు. ఈ ప్రారంభోత్సవానికి సీనియర్ క్రీడాకారులు, కణేకల్ చెరువు సంఘం అధ్యక్షులు రమేష్, ప్రభుత్వ వైద్యశాల అధ్యక్షులు నాగరాజు టౌన్ కన్వీనర్ అనీల్ చౌదరి, గోవర్ధన్ రాజేష్, పురుషోత్తం, అహమ్మద్, ముజ్జు సద్దల శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## పంచముఖ ఆంజినేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఉరవకొండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలోగల పంచముఖ ఆంజినేయస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం మాఘమాసం పౌర్ణమి ఆదివారం ప్రత్యేక పూజలు కొనసాగాయి. తెల్లవారుజామున స్వామివారి మూలవిరాట్‌కు విశేష ద్రవ్యాలతో అభిషేకం ఆకు పూజలు, ఉత్సవమూర్తికి వడల హారంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి భక్తులు పెద్దఎత్తున స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, సంబంధిత అధికారులు

**పుట్టపర్తి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 04, ఉదయం 900 గంటలకు హిందూపూర్‌లోని ఎస్ డి జి ఎస్ ఎం బి ఏ కళాశాల నందు నిర్వహించే జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ కోరారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి బండ్ల హరికృష్ణ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లను ఆదివారం జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దాదాపు 12 బహుళ జాతి కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,బి. ఫార్మసీ /ఎం. ఫార్మసీ, నర్సింగ్ / ఎనీ డిగ్రీ , ఎనీ బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని, ఈమెగా జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 10 వేల నుండి 25 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్, ఆధార్ కార్డ్, రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు, 9676706976, 9959416770 ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని తెలియజేశారు. అర్హత కలిగిన అభ్యర్థులు naipunyam.ap.gov.in లో రిజిస్టర్ చేసుకోవాలని కోరారు.

## రాబోయే ఎన్నికల్లో వైసీపీ విజయం తథ్యం



మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు 2029లో జరిగే ఎన్నికల్లో వైకాపా పార్టీ విజయం తథ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాస్తవాలు మాట్లాడుతూ ప్రశించే వారిపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోందని మండిపడ్డారు. ఈ అరాచక పాలనకు చరమ గీతం పాడే పరిస్థితి త్వరలోనే వస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైస్‌చైర్‌పర్సన్ వరలక్ష్మియాదవ్, కౌన్సిలర్ నజీర్, నాయకులు గురుప్రసాద్‌యాదవ్, దస్తగిరి, షఫీ, కుమార్, మహబూబ్‌బాషా, హనుమంతురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కమలంలో యువ ప్రతిభకు గుర్తింపు.

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 1, ప్రభాతవాం**



అజేష్ యాదవ్‌ను అభినందిస్తున్న బిజెపి నాయకులు

యువ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అజేష్ యాదవ్ భారతీయ జనతా పార్టీ కమలంలో ఉత్సాహవంతులు పార్టీ కోసం పనిచేసే యువకులకు పెద్దపీట వేస్తుంది. అనంతపురం కు చెందిన యువ నాయకులు అజేష్ యాదవ్ కు యువ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించారు. తనకు రాష్ట్రస్థాయిలో ఉన్నతమైన స్థానాన్ని కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నానన్నారు. తనకు పార్టీ ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం కాకుండా గ్రామస్థాయి నుండి పార్టీ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానని సందర్భంగా ఆయన తెలియజేస్తున్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీన్ మాధవ్ కి మరియు బీజేవైయం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## పరిగి పరిసరాల్లో ఏరియల్ సర్వే



గ్రామం లో చక్కర్లు కొడుతున్న హెలికాప్టర్

**పరిగి ఫిబ్రవరి 1,ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా, పరిగి సమీపంలోని చెరువు పరిసరాల్లో ఖనిజ నిక్షేపాల గుర్తింపు కోసం కేంద్ర భూగర్భ గనుల శాఖ హెలికాప్టర్ సహాయంతో సాంకేతిక సర్వే చేపట్టింది. ఈ ఏరియల్ సర్వే ద్వారా భూగర్భంలో ఉన్న విలువైన ఖనిజాల నిల్వలను గుర్తించడానికి నిపుణులు ప్రయత్నిస్తున్నారని విశ్వాసనీయ వర్గాల సమాచారం . ఈ సర్వే స్థానికంగా ఆసక్తిని, ఆందోళనను రేకెత్తించింది సర్వే వివరాలు పెనుకొండ నియోజకవర్గం, పరిగి చెరువు, హెలికాప్టర్ ద్వారా అత్యాధునిక సాంకేతికత (ఏరియల్ సర్వే ) ఉపయోగించి భూగర్భ స్కాన్. పరిగి చెరువు పరిసర ప్రాంతాల్లోని ఖనిజ నిక్షేపాలను, వాటి విస్తీర్ణాన్ని గుర్తించడం. హెలికాప్టర్ తక్కువ ఎత్తులో ప్రయాణిస్తూ సర్వే నిర్వహిస్తుండటంతో, చిన్నపిల్లలు పెద్దలు, గ్రామ ప్రాజనీకం కేరింతలతో, హర్షం వ్యక్తం చేశారు

## పెద్ద చౌడేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

-ఒడి బియ్యం సమర్పించిన మహిళలు

**ఉరవకొండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



పట్టణంలోని 4వ వార్డులోగల పెద్ద చౌడేశ్వరిదేవి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం మాఘమాసం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. ప్రాతఃకాలంలో అమ్మవారి మూలవిరాట్‌ను విశేష ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ తీర్థ ప్రసాదాలు అందించింది.

## ప్రభుత్వం మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలి

-ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌని పాతిరెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌని పాతిరెడ్డి

**ఉరవకొండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు మధ్యంతర భృతిను (ఐఆర్) వెంటనే ప్రకటించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌని పాతిరెడ్డి, ఉపాధ్యక్షులు కోనంకి అశోక్‌కుమార్, జిల్లా అధ్యక్షులు కె.నరేష్, ప్రధాన కార్యదరి ్శ గౌని మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పెన్నహోబిళంలో ఆదివారం ఏపీటీఎఫ్ ఉరవకొండ జోన్ సమావేశం జరుగగా వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్)ను రద్దు చేయాలని, 2023 డీఎస్సీ వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు పీఆర్‌సీ కమీషన్‌ను నియమించపోవడం దారుణమన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు, 2022 నుండి పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్ బిల్లులు మంజూరు చేయాలని, సీపీఎస్ ఉద్యోగులకు డీఏ బకాయిలు చెల్లింపులో ఉన్న అసమానతలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్-1938లో జిల్లా గౌరవాధ్యక్షులుగా పనిచేసిన కేటి రంగ ప్రసాద్ ఏపీటీఎఫ్-257 ఆశయాలు, విధి విధానాలు, సేవా కార్యక్రమాలు, సంఘంలో ప్రజాస్వామ్య విధానాలు నచ్చి సంఘంలో చేరి సభ్యత్వం స్వీకరించారని సంఘం తెలిపింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదరి ్శ బి.సి.ఓబన్న, రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాసులు, ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు, బొమ్మనహాల్, బెలుగుప్ప, గుంతకల్లు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.లోకేష్, వై.భువనేశ్వరచౌదరి, వై.విజయ్‌కుమార్ యాదవ్, ఎస్.ధనుంజయ, సాకే మునిస్వామి, నజీర్ అహ్మద్, వన్నూరుస్వామి, దేవ శిఖామణి, రాము, చంద్రశేఖర్, జిల్లా ఆడిట్ కన్వీనర్ వి.ఈశ్వరయ్య, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు బండారు నారాయణస్వామి, ఆర్.శ్రీనివాసులు, కె.టి.రంగప్రసాద్, విశ్రాంత ఉపాధ్యాయులు తమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మల్లేశ్వరస్వామి గ్రామోత్సవం

-గ్రామోత్సవంలో ప్రత్యేకాకర్షణగా వీరభద్రుడి నృత్యం



గ్రామోత్సవంలో హారతులతో యువతులు, వీరభద్రుడు

**ఉరవకొండ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

పట్టణంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం మాఘమాసం పౌర్ణమి ఆదివారం రాత్రి భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. రెండు రోజులుగా జరుతున్న ఉత్సవాల్లో భాగంగా రాత్రి శివ మాలదారుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌లో శోభాయమానంగా తీర్చిదిద్దిన భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్ల ఉత్సవమూర్తులను కొలువుదీర్చి మహిళలు కళశాలతో ముందు నడగా మేళతాళాలు డప్పు వాయిద్యాల నడుమ పట్టణ వీధుల్లో గ్రామోత్సవం వైభవంగా కొనసాగింది. గ్రామోత్సంలో వీరభద్రుడి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామోత్సవంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన శివ మాలదారులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఉదయం అర్చకులు అంపయ్యస్వామి బృందం మల్లేశ్వరస్వామి మూలవిరాట్‌కు రుద్రాభిషేకం, నవగ్రహ పూజలు నిర్వహించగా మధ్యాన్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం కొనసాగింది.

## ఘనంగా సంత్ రవిదాస్ జయంతి వేడుకలు



చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

**గుత్తి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**

పట్టణంలో ఆదివారం సామాజిక సంఘ సంస్కర్త, ఆధ్యాత్మికవేత్త సంత్ రవిదాస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చర్మకారుల సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ఆయన రచించిన కీర్తనలు సిక్కు మత గ్రంథంలో పొందుపరచబడ్డాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అడవిరాముడు, లాలెప్ప, రామదాసు, ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మాఘ పౌర్ణమి వేడుకలు

**వజ్రకరూరు ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**



మాఘపౌర్ణమి పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రముఖ శైవాలయాలలో పౌర్ణమి వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయాన్నే భక్తులు, శివ మాలధారులు చన్నీటి స్నానాన్ని ఆచరించి, పంచామృత అభిషేకాలు చేశారు. మండల కేంద్రంలోని శ్రీ భోగేశ్వర, శ్రీ నగరేశ్వర, శ్రీరామలింగేశ్వర లతోపాటు జరుట్ల రామపురంలోని శ్రీ రామలింగేశ్వరుని ఆలయం లో శివలింగాలకు నమక చమకాలతో రుద్రాభిషేకం నిర్వహించి లింగాలను విశేషంగా అలంకరించారు. వజ్రకరూరులో సాయంత్రం శ్రీ నగరేశ్వర స్వామి ఉత్సవమూర్తిని గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా శివ మాల దారులు ఓం నమశ్శివాయ అంటూ పరిసర ప్రాంతాలను భక్తి పరవశ్యంలో ముంచెత్తారు. భక్తులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కుమార్ రెడ్డి మృతదేహాని నివాళులు అర్పించిన కాపు

**గుమ్మఘట్ట ఫిబ్రవరి 01 ప్రభాతవార్త**

గుమ్మఘట్ట మండలం పరిధిలోని బేలోడు గ్రామానికి చెందిన కుమార్ రెడ్డి శనివారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి శ్రేణులు అభిమానులు తో పాటు కలిసి పోస్టుమార్టం నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వ హాస్పిటల్ నందు ఉంచిన నందు కుమార్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



నివాళులు అర్పిస్తున్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి →

## వైభవంగా విప్రమలై లక్ష్మీనరసింహ స్వామి రథోత్సవం

- కనీవినీ ఎరగని జన సందేహం భారీ సంఖ్యలో హాజరైన భక్తులు



రథోత్సవ దృశ్యం

**రాయదుర్గం ఫిబ్రవరి 1 ప్రభాత వార్త**

రాయదుర్గం మండలం మల్లాపురం గ్రామంలో వెలిసిన శ్రీ విప్లమలై లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మ రథోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం స్వామి వేద పండితులు హరిప్రసాద్ భరద్వాజ్ పర్యవేక్షణలో శ్రీ స్వామివారికి ఉదయం పంచామృతాభిషేకం పుష్పాలంకరణ నైవేద్య పూజలు నిర్వహించారు అనంతరం 9 గంటలకు రథంగా హోమం హోమం ప్రారంభమై 11:15 నిమిషాలకు పూర్ణాహుతి మహా మంగళహారతి నిర్వహించారు అనంతరం పుర ప్రముఖులు స్వాములు మడుగుతేరును ప్రారంభించారు అనంతరం 12 గంటలకు బ్రహ్మ రథోత్సవాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు దంపతులు పాల్గొని ప్రారంభించారు మధ్య వేదమంత్రో చరణం మంగళ వాయిద్యాల మేడమ్ములతో బ్రహ్మ రథాన్ని ఊరేగించారు బ్రహ్మరథం పై భక్తులకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి లక్ష్మీ సమేతంగా భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు ఆర్టీసీ వారు భక్తులకు రాయదుర్గం పట్టణం నుండి బస్సుల ద్వారా బొక్కలను తరలించారు ఆర్టీసీ తో పాటు మరో రెండు ప్రైవేట్ బస్సులు కూడా ఏర్పాటు చేశారు పోలీస్ ఇన్స్పెక్టర్ సీఐ గాయనాయక ఆధ్వర్యంలో పోలీసులు ఎక్కడ అవాంఛనీయ సంఘటన జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు డీఎస్పీ రవిబాబు పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు పాటిల్ సదాశివరెడ్డి ఆనంద్ రెడ్డి హాజరయ్యారు ఈ కార్యక్రమానికి హాజరైన భక్త జనులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ అధ్యక్షుడు బిఎన్ తిప్పేస్వామి ఉపాధ్యక్షుడు ధర్మారెడ్డి కోశాధికారి జిఎన్ నరసింహులు ఉప కోశాధికారి ఎస్సారెస్ సత్యనారాయణ అకౌంటెంట్ వెంకటేశులు కార్యదర్శి గురు రాఘవేంద్రప్రసాద్ ప్రచార కార్యదర్శి కమలాక్షుడు కమిటీ సభ్యులు చిన్న తిప్పేస్వామి ఆనంద్ రెడ్డి గురునాథరెడ్డి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి నరసింహులు బాలయ్య రంగనాథ్ గుమ్మడి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు

## ప్రముఖులను వివాహ కార్యక్రమంకు ఆహ్వానం



మాజీ మంత్రి శ్రీరాముల, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథిని వివాహ కార్యక్రమంకు ఆహ్వానిస్తున్న బండి క్రిష్ట ప్ప

డి.హిరెహాళ్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప తన కుమారుడు నరేంద్ర వివాహ కార్యక్రమం కు పలువురు ప్రముఖులను ఆహ్వానించారు. ఆదివారం వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి ఆ సేవాసమితి ఉప కార్యదర్శి నాగలాపురం నారాయణ స్వామి, న్యాయ సలహాదారులు న్యాయవాది రవిచంద్ర, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, విశ్రాంతి డిఎస్పి శ్రీరాములు సభ్యులతో కలిసి ఆయన బళ్ళారి, ఆలూరు, ఆలరివి, ఆదోని తదితర ప్రాంతాలకు చెందిన పలువురు ప్రముఖులను కలుసుకొని పెళ్లి పత్రికలు అందజేసి వివాహ కార్యక్రమం కు ఆహ్వానించారు. మాజీ మంత్రివర్యులు బళ్లారి శ్రీరాములు, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, బళ్లారి నగరం మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి బళ్ళారి దివాకర్, గుమ్మనూరు చిన్నాయప్ప లను కలుసుకొని రాయదుర్గం పట్టణం మార్కెట్ యార్డ్ లో జరుగునున్న తన కుమారుడి వివాహానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాస్ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, హనుమంతరాయుడు, ఆ సేవాసమితి ఉపకోశాధికారి పై తోట రఘు, సభ్యులు అజయ్ ట్రైలర్ రఘు, ఓబులాపురం తెదేపా గ్రామ అధ్యక్షులు తాయప్ప, మిత్రులు సిద్దేశ్వర పైగేరి హమాలి యూనియన్ అధ్యక్షులు కురుబ గురుమాల్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవం

అమరాపురం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వెలసిన శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకలు మాఘ శుద్ధ పౌర్ణమి ఆదివారం అంగరంగ వైభవంగా భక్తుల కోలాహలం మధ్య జరిగింది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు స్వామివారి మూల విగ్రహానికి తెల్లవారు జామున అభిషేకం అర్చనలతో పాటు విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తిని దేవాలయం నుండి మేళ తాళాలతో హరినామ స్మరణ చేస్తూ ఊరేగింపుగా తీసుకొనివచ్చి బ్రహ్మరథోత్సవంలో వుంచి బ్రహ్మహారథోత్సవాన్ని లాగారు. ఈ సందర్భంగా భక్తులు మొక్కుబడిగా అరటి పండ్లు బురుగులు బెల్లం రథానికి విసిరి



స్వామి వారి బ్రహ్మరథోత్సవం

మొక్కుబడి తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణులకు అన్నసంతర్పణ కార్యక్రమం శ్రీరామ్ వెంకట చలపతి సోదరులు, భోజన సేవాకర్తలు సావిత్రమ్మ ,కొప్పరం నాగప్ప కుటుంబ సభ్యులు, సార్వజనికులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని శివరం కృష్ణమూర్తి, రాజమ్మ జ్ఞాపకార్థంగా శ్రీ బాలాజీ ఇండస్ట్రీస్ వారిచే నిర్వహించబడింది. పానక సేవాకర్తలు నవ్య శ్రీ బిజీ రాజకుమార్ వీరిచే నిర్వహించే బడినది. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు: వెంకటసుబ్బయ్య, కార్యదర్శి ఎస్.కె చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ ఏం భరతరాజు, జాయింట్ సెక్రెటరీ ఎంకే రాఘవేంద్ర, ట్రెజరర్ కేపీ బాలాజీ తదితరులు పాల్గొన్నారు. ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో విచ్చేసిన ప్రముఖులకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా ముఖ్య అతిథులుగా జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు రత్నమ్మ నరసింహామూర్తి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, ఎంపిటిసి నాగభూషణ్,రిటైర్డ్ ఎంఎల్ఓ బసవలింగప్ప, కెంచప్ప, తదితరులతోపాటు అమరాపురం బంగారుపాలెం మద్దనకుంట వీరాపురం పులికుంట భక్తాదులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి బ్రహ్మరతోత్సవాన్ని తిలకించారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా మడకశిర సీఐ సుబ్రహ్మణ్యం, ఏఎస్ఐ రమణ, సిబ్బంది శ్రీనాథ్, శ్రీరంగప్ప, తదితర పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తును నిర్వహించారు.

## బదిలీ పై వెళ్తున్న ఎస్సై ఈశ్వరయ్యకు ఆత్మీయ వీడ్కోలు



ఎస్సై ను సన్మానిస్తున్న డిఎస్పీ, రూరల్ సీఐ, ఎస్సై లు, సిబ్బంది

గుమ్మఘట్ట ఫిబ్రవరి 01 ప్రభాత వార్త

స్పష్టమైన ఆలోచన, విషయంపట్ల అవగాహనతో పోలీసు శాఖలో సమర్థవంతంగా విధులు నిర్వహించినట్లు డీఎస్పీ రవి బాబు, రూరల్ సీఐ వెంకటరమణ ఎస్సై లు గురు ప్రసాద్ రెడ్డి,నాగమధు, చిన్న రాయుడు పలువురు పేర్కొన్నారు గుమ్మఘట్ట ఎస్సై గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లుతున్న ఈశ్వరయ్య కి పోలీసు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది గుమ్మఘట్ట మండలం లోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఆత్మీయ విడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ఈ సభలో ముఖ్యఅతిధిగా కళ్యాణదుర్గం డీఎస్పీ రవి బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ రవి బాబు మాట్లాడుతూ ఈశ్వరయ్య గుమ్మఘట్ట ఎస్సై గా వచ్చిన సంవత్సరం నాలుగు నెలలు కాలంలో ఎస్సై గా ఈశ్వరయ్య స్పష్టమైన ఆలోచన, విషయంపట్ల అవగాహనతో సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. మండల కన్వీనర్ కాలువ సన్నన్న మాజీ కన్వీనర్ గిరి మల్లప్ప మాట్లాడుతూ ఎస్సై ఈశ్వరయ్య మారుమూల ప్రాంతమైన గుమ్మఘట్ట ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కృషి చేశారని తెలిపారు బ ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవి బాబు,రూరల్ సిఐ వెంకటరమణ,డి హిరేహాల్ ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి,కణేకల్ ఎస్సై నాగమదు, ప్రస్తుతం గుమ్మఘట్ట ఎస్సై చిన్న రాయుడు, హెడ్ కానిస్టేబుల్ రఘు బాబు, ఆంజనేయులు, కానిస్టేబుల్లు అనిల్,గంగాధర్, నాగార్జున మధుబాబు, గంగన్న, మల్లికార్జున, నగేష్, అమరేంద్ర,మరియు టిడిపి మండల కన్వీనర్ కాలువ సన్నన్న, మాజీ కన్వీనర్ గిరి మల్లప్ప, రాయదుర్గం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోనబావి మిద్దింటి ధానవేంద్ర,కెపిదొడ్డి నాగరాజు, సర్పంచ్ నాగరాజు, బేలోడు సంజీవ బెస్త శ్రీరాములు మండల ప్రజలు పాల్గొన్నారు

## అంబటి రాంబాబు పై కేసు నమోదు

కొత్తచెరువు ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

రెండు రోజుల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై బూతులు తిడుతూ రాష్ట్ర ప్రజలు ను బెదిరించడం వారి మనోభావాలు దెబ్బతీసే విధంగా అనుచిత వ్యాఖ్యలు .చేసిన అంబటి రాంబాబు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివారం కొత్తచెరువు పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ జిఎం శంకర్ కి తెదేపా నాయకులు హిందూపురం పార్లమెంట్ ప్రతినిధి సలక్క గారి శ్రీనివాసులు, కన్వీనర్లు అడపాల రామకృష్ణ, వలిపి శ్రీనివాసులు ఫిర్యాదు చేశారు వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## సుబ్బారెడ్డి నీ వ్యాఖ్యలు వెనక్కి తీసుకో లేదంటే...మీ ఇళ్లు ముట్టడిస్తాం

- టిడిపి నేతలపై మండిపడ్డ గోరంట్ల మండల వైసీపీ శ్రేణులు



సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ ముఖ్య నేతలు

గోరంట్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

వైసిపి నేత మాజీమంత్రి అంబటి రాంబాబు వ్యవహారంలో గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్బారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో వారి ఇంటిని ముట్టడిస్తామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పట్టణ అధ్యక్షులు మేదర శంకర హెచ్చరించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం రాత్రి మాజీ మంత్రి అంబటి రాంబాబు దిష్టిబొమ్మను పట్టణంలో దగ్ధం చేసిన అనంతరం చేసిన వ్యాఖ్యలపై ఆదివారం పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు అభ్యంతరాలను ఖండిస్తూ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వెంకటేష్, పట్టణ అధ్యక్షులు జిల్లా అధికార ప్రతినిధి మేదర శంకర, జిల్లా ఉపాధ్యక్షులు నార్సింపల్లి రఘురామిరెడ్డి, జిల్లా మాజీ స్టీరింగ్ కమిటీ సభ్యులు గంపల రమణారెడ్డి, సర్పంచు అశ్వర్థరెడ్డిలు మాట్లాడుతూ రాజకీయ నాయకులు చేసే వ్యాఖ్యలు గౌరవ ప్రదంగా ఉండాలని అలా కాకుండా కులం పేరుతోనో వ్యక్తిగతంగానో చేసే ఆరోపణలు శృతి మించితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని గోరంట్ల మండల టీడీపీ నాయకులకు గోరంట్ల మండల వైసీపీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేదర శంకర, జిల్లా ఉపాధ్యక్షులు నార్సింపల్లి రఘురాంరెడ్డి, గంపల రమణారెడ్డి, సర్పంచు అశ్వర్థరెడ్డి, ఆంజనేయులు, ఎంపీటీసీ ఓబుల్‌రెడ్డి, ఉప సర్పంచు శ్రీనివాసులు, హేమసుందర్‌రెడ్డి, గుంతపల్లి అశోక్‌రెడ్డి, సంపత్‌కుమార్, బాబావలి, జై చంద్రారెడ్డి, నారప్ప, శివ, లక్ష్మినారాయణయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్యవర్గ అభ్యర్థులకు ఏకగ్రీవ మద్దతు

- ఏపీ ఎన్జీ జివోస్ జిల్లా అధ్యక్షులు లింగా రా మ్మోహన్




జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షులు లింగా రామ్మోహన్

పుట్టపర్తి(కల్చరల్), ఫిబ్రవరి 01, ప్రభాతవార్త

ఏపీ ఎన్జీ జీవో రాష్ట్ర కార్యవర్గం ఎన్నికల సందర్భంగా నామినేషన్ వేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డి.వి.రమణ, కార్యవర్గ సభ్యులకు శ్రీ సత్య సాయి జిల్లా నుండి ఏకగ్రీవ తీర్మానంతో మద్దతు తెలియజేసినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు లింగా రామ్మోహన్ తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం ఉదయం 10 గంటలకు సాయి బృందావనం హోటల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లింగ రామ్మోహన్ , జిల్లా కార్యదర్శి ఈశ్వర్ నాయక్ ,07 తాలూకా ల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దాదాపుగా 80 నుంచి 100 మంది శ్రీ సత్య సాయి జిల్లా నుండి పెద్ద ఎత్తున నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని వారికి శ్రీ సత్య సాయి జిల్లా తరఫున పూర్తి సంఘీభావం ప్రకటించాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళా విభాగం చైర్ పర్సన్ రాజేశ్వరి ఆద్వర్యంలో నూతన జిల్లా స్థాయిలో మహిళా విభాగం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ బి.ఈశ్వరప్ప జిల్లా ఉపాధ్యక్షులు రామ్మోహన్ ప్రసాద్, రవీంద్రనాథ్ రెడ్డి , గఫూర్ ,రాజేష్ , రాజేశ్వరి , కార్యనిర్వాహక కార్యదర్శి రాజు, కోశాదికారి ఈశ్వర్ కుమార్ , సంయుక్త కార్యదర్శి సిబగితుల్లా, ప్రణీష్ రావు ,హారీశ , పట్టణ అద్యక్షులు దేవేంద్ర, తాలూకా కార్యదర్శి సూర్యనారాయణ, 07 తాలూకా అధ్యక్షులు, కార్యదర్శిలు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీస్ విధులను విస్మరించవద్దు




బదిలీ అయిన హోంగార్డులను సన్మానిస్తున్న ఎస్ఐ

బత్తలపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

ప్రజలకు సేవ చేయడంలో పోలీసుల విధులను విస్మరించవద్దని ఎస్ఐ సోమశేఖర్ పేర్కొన్నారు. ఆదివారం రాత్రి బత్తలపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ వివిధ పోలీస్ స్టేషన్లకు బదిలీ అయిన హోంగార్డులను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఏ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించిన తమ విధులను అంకితభావంతో నిర్వర్తించి పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులతో మెప్పు పొందాలన్నారు. అనంతరం ఇతర పోలీస్ స్టేషన్లకు బదిలీన హోంగార్డులు గంగాప్రసాదు, నారాయణస్వామి, నరసింహులు,బాల నాయుడు,చిన్నప నాయుడు,ఆస్మాభిలను ఘనంగా పూలమాలలతో సన్మానించారు. అనంతరం బదిలీ అయిన హోంగార్డులు మాట్లాడుతూ పోలీసులతో సమానంగానే విధుల పట్ల అంకితభావంతో నిర్వర్తించి పోలీసు వ్యవస్థకు మంచి పేరు తీసుకువస్తామని పేర్కొన్నారు.

## వైభవంగా శ్రీ శనీశ్వర స్వామి రథోత్సవం

పావగడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

పావగడ పట్టణంలో భక్తుల కొంగు బంగారంగా వెలసిన శ్రీ శనీశ్వర స్వామి రథోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది మాఘమాసం పౌర్ణమి పురస్కరించుకొని శనీశ్వర స్వామికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు 12 గంటలకి స్వామివారి రథోత్సవాన్ని ఊరేగించారు భక్తులు స్వామి రథోత్సవం పైకి అరటి పండ్లను వేసి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు అధిక సంఖ్యలో భక్తులు రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు అనంతరం భక్తులకు ఎస్ఎస్కె సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



రథాన్ని లాగుతున్న భక్తులు ←

## కేంద్ర బడ్జెట్లో ఏపీకి మొండిచేయి

సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త



కూటమిలో ఉంటూ ఏపీకి కేంద్ర బడ్జెట్ లో మొండి చేయి చూపారని శ్రీ సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2025 26 బడ్జెట్లో మొత్తం వ్యయం రూ 50, 65,345 కోట్లుగా ప్రకటించి, బడ్జెట్ను సవరించి రూ 49,64,842 కోట్లకు తగ్గించి ఇప్పుడు మళ్లీ రూ 53,47, 315 కోట్లు ఘనంగా ప్రకటించారని ఇది పేద ప్రజలను కాగితాల్లో మోసగించడమేనని వేమయ్య యాదవ్ విమర్శించారు.ఉభయ రాష్ట్రాలకు అతిపెద్ద బహుళార్ధక జాతీయ పోలవరం ప్రాజెక్టును ఈ బడ్జెట్లో నిధులు తక్కువగా కేటాయించి పోలవరం ప్రాజెక్టుకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. జాతీయ ప్రాజెక్టుకు త్యాగం చేసిన పోలవరం నిర్వాసితులకు నిధులు కేటాయించడంలో తీవ్ర అన్యాయం చేశారన్నారు.కేంద్ర ప్రభుత్వం చంద్రబాబు అండదండలతో అధికారంలో ఉన్న ఏపీకి ప్రపంచ బ్యాంకు నుండి అప్పులతో నిధులు కేటాయించడం దారుణమన్నారు.ఏపీ గ్రామీణ రహదారులు పట్టణ మురుగు నీటిపారుదల ప్రకృతి వ్యవసాయం రహదారులు వంతెనలు అమరావతి రాజధానికి అమరావతి సమకృత పట్టాభివృద్ధికి నిధులు కేటాయింపులు ప్రపంచ బ్యాంకు అప్పులతో కేటాయించడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులు తక్కువగా కేటాయించాలని 125 రోజుల పని దినాలు అమలు చేస్తామంటూ 95 కోట్లు కేటాయించడం గొప్పగా చెప్పుకుంటున్నారని అదే నిజంగా 125 రోజులు పని ఇవ్వాలంటే కనీసం మూడు లక్షల కోట్లు కావాలన్నారు. ఈ బడ్జెట్ సంక్షేమం కోసం కాకుండా కార్పొరేట్ వర్గాల ప్రయోజనం కోసమే ఇది రూపొందించిందన్నారు. అందుకే అన్ని వర్గాల ప్రజలు ఈ బడ్జెట్ వ్యతిరేకంగా ఫిబ్రవరి 12 జరిగే సార్వత్రిక సమ్మెలో మన వాణి వినిపించి కేంద్ర ప్రభుత్వంకి తగిన బుద్ధి చెప్పాలని వేమయ్య యాదవ్ పిలుపునిచ్చారు.

## కంటి వైద్య శిబిరానికి అనూహ్యస్పందన



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

ధర్మవరం,ఫిబ్రవరి1,ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల ఆవరణంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి అనూహ్య స్పందన లభించింది. యువర్స్ ఫౌండేషన్, బెంగళూర్ లయన్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి. జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా ఈ ఉచిత కంటి వైద్యశిబిరంనిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో 79 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా ఇందులో 41 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపికచేసినట్టు యువర్స్ ఫౌండేషన్ అధ్యక్ష,కార్యదర్శులు శీలానాగేంద్ర, జయరాంలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువర్స్ పౌండేషన్ ప్రతినిధులు రేణిగుంట వెంకట నాగార్జున, జాయింట్ సెక్రటరీ గర్రె రమేష్ బాబు, క్యాంప్ చైర్మన్ రాధాకృష్ణ, సభ్యులు వైకేశ్రీనివాసులు, చాంద్ బాషా, సీకే రామాం జినేయులు, రామచంద్రగుప్తా, ఓపీ ప్రసాద్, కృష్ణమూర్తి, రిటైర్ట్ ఆర్మీ శ్రీదర్ పాల్గొన్నారు.

## ఉపాధిపరిరక్షణ యాత్రను జయప్రదం చేయండి

ధర్మవరం, ఫిబ్రవరి1,ప్రభాతవార్త



సమావేశంలో డీసీసీ అధ్యక్షులు షాన్వాజ్, జిల్లా పరిశీలకులు నరసింహులు

మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని కాంగ్రెస్ పార్టీరాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలమ్మ చేపట్టిన ఉపాధిహామీ పరిరక్షణ యాత్రను జయప్రదం చేయాలని డీసీసీ అధ్యక్షులు షాన్వాజ్.జిల్లా పరిశీలకులు నరసింహులు పిలుపు నిచ్చారు. ఈ మేరకు స్థానిక కాం గ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని రద్దు చేస్తూ కొత్తపథకాన్ని కేంద్రప్రభుత్వం తీసుకురావడాన్ని నిరసిస్తూ ఏపీ పీసీసీ అధ్యక్షురాలు చేపట్టిన ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర ధర్మవరం నియోజకవర్గంలో బత్తలపల్లిమండలం ముగ్గురు గ్రామంలో ఈనెల 4న చేరుకుంటున్న సందర్భంగా ముస్టూరు గ్రామంలో నియోజకవర్గ సమన్వయకర్త నరేశ్ యనమల ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం జరుగుతుందన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ఉపాది హామీ పథకంపై తీవ్రమైన దాడి మొదలైందని పేదలకు పట్టెడన్నంపెట్టే ఉపాది హామీనని ఎలా నిర్వీర్యం చేయాలో మోడీ ప్రభుత్వం కసరత్తు ప్రారంబించిందన్నారు. యూపీఏ ప్రభుత్వంలో తెచ్చిన మహాత్మాగాంధీ ఉపాది హామీ చట్టం రద్దు చేసి విబిగ్రామంజీ అనే కొత్తబిల్లును పార్లమెంట్ ఆమోదించిందన్నారు. ఈ కొత్తబిల్లు వల్ల ఉపాది హామీకూలీలకు ఒరిగిందేమి ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెసనాయకులు ఎస్ఎండౌలా, చైతన్య, అల్లాబకాష్ పాల్గొన్నారు.

## సత్యసాయి మంచినీటి పథకం ఉద్యోగుల్లో ఆందోళన

పుట్టపర్తి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలకు దాహార్తి తీర్చిన అపర భగీరథుడు శ్రీ భగవాన్ సత్యసాయిబాబా పేరుమీద నిర్వహిస్తున్న మంచినీటి పథకం ప్రాజెక్టును జిల్లా పరిషత్ నిధులతో నడపాలని ప్రభుత్వం నిర్ణయించడం పట్ల ఉద్యోగుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్డబ్ల్యూఎస్ లో విలీనం చేయాలని ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబరు 83 సెప్టెంబర్ నెల 22వ తేదీ 2025, తో పాటు తాజాగా మేమో నెంబర్ 1642335/సిడిఎంసీ జనవరి నెల 28వ తేది 2026న ప్రభుత్వం విడుదల చేసింది. సత్య సాయి బాబా 1994 సంవత్సరంలో సుమారు 750 గ్రామాలకు సురక్షిత మంచినీటి సరఫరా చేయాలన్న సంకల్పం తో, అప్పట్లోనే సుమారు రూ.500 కోట్ల నిధులతో ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేసిన విషయం అందరికీ విధితమే. కాగా సత్య సాయి బాబా ఆశయాన్ని నీరు కార్చే విధంగా, కొందరు అధికారులు తీసుకుంటున్న నిర్ణయాలు అభ్యంతరంగా ఉన్నాయని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆర్డబ్ల్యూఎస్ ద్వారా నిర్వహిస్తున్న సిపిడబ్ల్యూఎస్ పనితీరు, అలాగే సత్య సాయి స్కీముల పనితీరు మధ్య తేడాను ఇటు ప్రజలు, బాబా భక్తులు అటు ప్రజా ప్రతినిధులు, గమనించాలని సంస్థ ఉద్యోగులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై ప్రజా ప్రతినిధులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సత్యసాయి త్రాగునీటి పథకం అభ్యున్నతికి కృషి చేయాలని వారు కోరుతున్నారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలలో నాలుగు ప్రధాన సత్యసాయి స్కీములను సిపిడబ్ల్యూఎస్ లో విలీనం చేసే ప్రభుత్వ ఆదేశాలను ఉపసంహరించుకునే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలకు 105 మంది గైర్హాజరు

కొత్తచెరువు ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షల (ప్రాక్టికల్ పరీక్షలు)లో భాగంగా 32 కళాశాలలలో జనరల్ మరియు వొకేషనల్ ప్రయోగ పరీక్షలు జరిగాయి. ఈ ప్రాక్టికల్ పరీక్షలకు మొత్తం 105 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని డి ఐ ఈ ఓ చెన్నకేశవ ప్రసాద్ తెలిపారు .జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు రామరాజు, ప్రశాంతి ధర్మవరం మరియు తాడిమర్రి నందు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు శ్రీనివాసులు ,అంజిత్ నాయక్ , హిందూపురం పట్టణం నందు పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. పరీక్షల కమిటీ సభ్యులు ప్రశాంత్ మరియు జయచంద్ర ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి చెన్నకేశవ ప్రసాద్ తో కలసి గోరంట్ల, పుట్టపర్తి మరియు కొత్తచెరువు పట్టణాల లోని పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.

## వ్యవసాయ సంఘం నాయకులు ఎంజిఎన్ ఆర్ జి ఎస్ పాత చట్టం పునరుద్ధరించాలి



ఉపాధి కూలీలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

పుట్టపర్తి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎం జి ఎన్ ఆర్ జి ఎస్) పాత చట్టాన్ని పునరుద్ధరించాలని జిల్లా వ్యవసాయ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మేరకు శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి( మండలం) మామిలకుంట క్రాస్ , కప్పల బండ , జగరాజుపల్లి, జగరాజుపల్లి తండా, బ్రాహ్మణపల్లి, కొత్తచెరువు (మండలం) గొడవగానపల్లి, కొత్తచెరువు,బైరాపురం తదితర గ్రామాలలో ఉపాధి హామీ పనుల దగ్గరికి వెళ్లి కూలీలలో చైతన్యం కల్పిస్తున్నట్లు తెలియజేశారు.

ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పాత చట్టం పునరుద్దరణకు ప్రతిజ్ఞ చేయించామన్నారు. పాత చట్టం హక్కుగా వ్యవసాయ కార్మికులు, కౌలు, పేద రైతులు, వృత్తిదారులు, ఇతర గ్రామీణ పేదలకు మేలు చేస్తుందన్నారు. పాత చట్టంలో కల్పించాల్సిన 100 రోజుల పనే అమలు కాలేదు. కొత్త చట్టంలో 125 రోజులకు పెంచామని చెప్పడం వంచించడమే అన్నారు. నిజంగా పని దినాల పెంపుకే అయితే పాతచట్టంలోనే దాన్ని సవరించవచ్చునీ, ఆ పని చేయకుండా ఆ చట్టాన్ని రద్దుచేయడం దుర్మార్గం అన్నారు. కేంద్రం నిధుల వాటా తగ్గించడం రాష్ట్రాలపై అదనపు బరువు మోపడం, కొన్ని రోజులు నిషేదం, పనుల నిర్ణయం లబ్దిదారులు కాకుండా ప్రభుత్వమే నిర్ణయించడం ఇవన్నీ పాత చట్టాన్ని నీరుగార్చి దెబ్బతీసేవే అన్నారు.

ఈ కార్యక్రమంలో కురభ రమాదేవి, గంగ రత్న, హేమలత, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం



పోస్టర్లను విడుదల చేస్తున్న యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి, నాయకులు

ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పించి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందామని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. స్థానిక యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా ప్రధానకార్యదర్శి రామకృష్ణనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిదిగా యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....భావిభారత పౌరులను సమాజంపట్ల బాధ్యతగా కుటుంబంపట్ల గౌరవంగా తన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకునే పౌరుడుగా తయారుచేయటంమన బాధ్యతగా బావించిపనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. 2026 జూన్ లో నూతన అకాడమిక్ ప్రారంభమవుతుందని బడిఈడు పిల్లలను మన ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించే దానికోసం ఉపాధ్యాయులుగా మనం ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులకు ప్రభుత్వబడి పట్ల నమ్మకాన్ని కల్గించాలన్నారు. ప్రభుత్వబడిలో ఉన్న సదుపాయాలని పిల్లల తల్లిదండ్రులకు చెప్పి వారిలో ప్రభుత్వ బడిపై నమ్మకాన్ని కల్గించాలన్నారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా పూర్వపు ప్రధానకార్యదర్శి సుదాకర్, జిల్లా ఉపాధ్యక్షులు జీహెచ్ బాబు, జిల్లా ఉపాధ్యక్షురాలు గౌరమ్మ, జిల్లాకోశాదికారి లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి అమర్ నారాయణరెడ్డి, రవివర్ధన్ రెడ్డి, మురళి, చెన్నకేశవులు, నాగేంద్రమ్మ, బాబు, రాష్ట్ర కౌన్సిలర్స్ మేరివరకుమారి, మహంతేశ్వర, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సునీల్ కుమార్, ధర్మవరం పట్టణ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జింకాహరికృష్ణ, రామాంజినేయులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు పై టిడిపి ఫైర్

గుమ్మఘట్ట ఫిబ్రవరి 01 ప్రభాత వార్త



కాలువ సన్నన్న

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబు పై టిడిపి నాయకులు ఫైర్ అయ్యారు ఆదివారం గుమ్మఘట్ట మండలం టిడిపి మండల కన్వీనర్ కాలువ సన్నన్న మాట్లాడుతూ. ముఖ్యమంత్రి చంద్రబాబును ఇష్టానుసారంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అని చూడకుండా వైసిపి నేత అంబటి రాంబాబు చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులను కూడా అవమానం గా బహిరంగంగా మాట్లాడటం దుర్భాషలాడటం వంటివి చేస్తున్నటువంటి అంబటి రాంబాబును రాజకీయాల నుంచి బహిష్కరించి రాజకీయాలు వదిలి వెళ్లిపోవడమే మంచిదని ఇటువంటి రాజకీయ నాయకులు ఆంధ్ర రాష్ట్రంలో ఉండుట ఒక దరిద్రమని ధ్వజమెత్తారు అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు

## సేవాలాల్ మహారాజ్ జయంతి మహోత్సవాల పోస్టర్లు విడుదల

-వేడుకలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన జిల్లా అధ్యక్షులు రవీంద్రనాయక్



పోస్టర్లు విడుదల చేస్తున్న జిల్లా అధ్యక్షులు

గోరంట్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

గుత్తి సమీపంలోని సేవాఘడ్‌లో ఈ నెల 13, 14, 15 తేదీల్లో జరగనున్న సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు రవీంద్రనాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహోత్సవాల పోస్టర్లను ఆదివారం ఆవిష్కరణ కమిటీ, మరియు గోరంట్ల మండల ఆల్ ఇండియా బంజారా సేవా ఆధ్వర్యంలో కెకె కంఫర్ట్ హాల్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ కమిటీ సభ్యులు ఠాగూర్‌నాయక్, అలాగే సాంస్కృతిక విభాగం సెక్రటరీ ఎస్.బాలాజీనాయక్, పీరునాయక్, శివమ్మ, పద్మజ, శాంతమ్మబాయి, ఆలిండియా బంజారా సేవా సంఘం గోరంట్ల అధ్యక్ష కార్యదర్శులు, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు, భక్తులు, బంజారా సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

